

# నవభూమి

## తెలంగాణ

అనుబంధం

14 మార్చి ,2025 శుక్రవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


# దర్జాగా కబ్జా!?

## ప్రభుత్వ స్థలాన్ని అమ్మేశారు..

- ప్రధాన పార్టీలకు చెందిన స్థానిక నాయకుల కుమ్మక్కు
- గోపీనగర్‌లోని పోస్టాఫీసు, కమ్యూనిటీ హాల్ స్థలం స్వాహా
- డిప్యూటీ కలెక్టర్‌కు 'జనం కోసం' ఫిర్యాదు

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 13:** ప్రధాన రాజకీయ పార్టీల నాయకులంతా కలిసి ప్రభుత్వ స్థలాన్ని అమ్మేశారు. కోట్లాది రూపాయల విలువచేసే పోస్టాఫీస్, కమ్యూనిటీ హాల్ స్థలాన్ని తెగనమ్మి సొమ్ము చేసుకున్నారు. సర్కారు జాగాను కబ్జా చేయడంలో ఓ బిల్డర్ కీలకపాత్ర పోషించాడు. ఈ భూ అక్రమణలో కబ్జాదారుల ప్రలోభాలకు లొంగని కొంత మంది స్థానిక నాయకులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో గతంలో కూల్చివేశారు. మళ్లీ షెడ్డు నిర్మించి కిరాయికి ఇచ్చుకున్న ఆక్రమణదారుల భూ బాగోతాన్ని స్థానిక నాయకులతో కలిసి జనం కోసం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి గురువారం శేరిలింగంపల్లి మండల డిప్యూటీ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. పూర్తి వివరాలిలా ఉన్నాయి. శేరిలింగంపల్లి మండలం, శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపి నగర్ లో గల శేరిలింగంపల్లి గ్రామ సర్వే నెంబర్ 64/1 లోని 2300 గజాల ప్రభుత్వ స్థలాన్ని ప్రజా అవసరాల నిమిత్తం ప్రభుత్వం కేటాయించింది. ప్రొసీడింగ్ నెం. ఎల్.సి.1/3670/2009, తేది 2-9-2010 ద్వారా అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎం.దాన కిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు. బీసీ హాస్టల్ భవన నిర్మాణం కోసం 750 గజాలు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం 1410 గజాలు, సబ్ పోస్ట్ ఆఫీస్ కోసం 200 గజాల స్థలాన్ని కేటాయించారు. బీసీ హాస్టల్ భవనాన్ని నిర్మించగా మిగతా స్థలం ఖాళీగానే ఉండిపోయింది.

ఈ సర్కారు జాగాపై కన్నేసిన గోపినగర్ కు చెందిన ఓ బిల్డర్ ఇందులో గదులు నిర్మించి కొంత మందికి అమ్మేశాడు. ఈ కబ్జా బాగోతానికి ఎవ్వరూ అడ్డు రాకుండా స్థానికంగా ఉన్న ప్రధాన పార్టీల రాజకీయ నాయకులతో పాటు మరి కొంత మందికి వాటాలు ఇచ్చాడు. కాగా ఈ కబ్జాదారుల ప్రలోభాలకు లొంగని





కొంతమంది నాయకులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రాజేంద్రనగర్ ఆర్డీఓ, శేరిలింగంపల్లి మండల డిప్యూటీ కలెక్టర్ కు గత ఏడాది ఏప్రిల్ 14వ తేదీన ఫిర్యాదు చేశారు. రెవెన్యూ అధికారులు కూల్చివేయడానికి వెళ్ళగా దాన్ని అడ్డుకునేందుకు ఆ స్థలాన్ని కొనుక్కున్న ఓ మహిళతో కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడేలా సదరు భూ కబ్జాదారుడు ఉసిగొల్పాడు. కబ్జా చేసిన బిల్డర్ ఆ స్థలంలో తిరిగి షెడ్డు నిర్మించి కొంతమేర కిరాయికి ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నాడు. ఈ అక్రమ కబ్జా భాగోతాన్ని వ్యతిరేకించిన స్థానిక నాయకులు కొందరు జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఆశ్రయించారు. గురువారం శేరిలింగంపల్లి మండల నాయిబ్ తహసిల్దార్ కు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేసి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కసిరెడ్డి భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# పిల్లల సమగ్రాభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పిల్లలు అటవీ క్యాంప్, హైదరాబాద్ పర్యాటక ప్రాంతాల సందర్శనకు ప్లాన్ చేయాలి
- బాలల సదనంలో పిల్లలకు కంప్యూటర్ విద్య అందేలా చర్యలు
- బాలల సదనం పిల్లలతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం నవభూమి బ్యూరో, మార్చి 13:** బాలల సదనంలో ఉన్న పిల్లల సమగ్రాభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో బాల సదనం పిల్లలతో ముచ్చటించారు. పిల్లలను క్యాంటీన్ కు తీసుకుని వెళ్లి స్వయంగా భోజనం, స్వీట్ వడ్డించి, వారితో కొంత సమయం ఆహ్లాదంగా గడిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ బాల సదనం పిల్లలు ఆహ్లాదకరమైన జీవనం కొనసాగేందుకు వీలుగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పిల్లలు ఇటీవలె వెళ్ళిన వండర్ లా అనుభవాలను కలెక్టర్



తెలుసుకున్నారు. పిల్లలతో కలిసి భవిష్యత్తులో అటవీ పర్యాటక ప్రాంతం సందర్శిద్దామని, గుడారాలు ఏర్పాటు చేసుకుని రాత్రంతా సరదాగా అక్కడే ఉండే విధంగా కార్యక్రమం ప్లాన్ చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. బాలల సదనంలో కంప్యూటర్లు ఏర్పాటు చేసుకొని పిల్లలకు ప్రాథమికంగా కోడింగ్ లాంగ్వేజ్, బ్రౌజింగ్, కెరియర్ గైడెన్స్



కు ఉపయోగపడే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. హైదరాబాద్ టూర్ లో భాగంగా టీ హబ్, టీ వర్క్స్, వీ హబ్ ను సందర్శించి పిల్లలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. రామ్ గోపాల్ రెడ్డి, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. నూరోద్దీన్, డిసిపియూ విష్ణు వందన, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి పైపులైన్లకు నిధులు మంజూరు చేయాలి

- శేరిలింగంపల్లిలో డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి
- జలమండలి ఎండీని కోరిన పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 13:** జలమండలి ప్రధాన కార్యాలయంలో మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ గురువారం కలిశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనులకు నిధుల మంజూరీ గురించి చర్చించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న డ్రైనేజి సమస్యల పరిష్కారానికి నిధులు విడుదల చేయాలని కోరారు. పెరుగుతున్న జనావాసాలకు అనుగుణంగా కాలనీవాసుల దాహార్తిని తీర్చడానికి, మిగిలిపోయిన అసంపూర్తి మంచి నీటి పైప్ లైన్ నిర్మాం కోసం నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, ఎండాకాలంను దృష్టిలో పెట్టుకొని



సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. జలమండలి ఎండీ అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందించి పైన పేర్కొన్న సమస్యలపై నిధులు మంజూరు చేస్తానని, సీవరేజ్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని దశల వారీగా నిధులను సమకూరుస్తానని చెప్పారని ఎమ్మెల్యే తెలిపారు.

# అసెంబ్లీ చరిత్రలో చీకటి రోజు

**ఖమ్మం-నవభూమి:** తెలంగాణ అసెంబ్లీ చరిత్రలో గురువారం చీకటి రోజుగా మిగులుతుందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం వేర్వేరు ప్రకటనలు విడుదల చేశారు. నిండు అసెంబ్లీలో అధికార పార్టీ పట్టపగలే ప్రజాస్వామ్యం గొంతు నొకిందన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**పరిగి,మార్చి 13 ( నవభూమి )** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని మోత్కూరు గ్రామానికి చెందిన సండి ధన్రాజ్ రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. విషయం తెలుసుకున్న హైకోర్టు న్యాయవాది కడుమూరు ఆనంద తను అందుబాటులో లేకున్నా తమ అనుచరుల ద్వారా 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గూద కృష్ణయ్య,గునిగారి అంజయ్య మాజీ సర్పంచి సారంగి పెంటయ్య,గూడా మొగులయ్య సిద్ధి చంద్రయ్య గునిగారి చంద్రయ్య గట్టు వెంకటేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పొనకల్ విద్యార్థుల ముందస్తు హెూలీ సంబురాలు



**జన్నారం, నవభూమి :-** పొనకల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయుల సమక్షంలో గురువారం ఘనంగా హెూలీ వేడుకలు జరుపుకున్నారు. పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉట్టికొట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పండగల విశిష్టతను విద్యార్థులకు ఉపాధ్యాయులు తెలియజేశారు. ఇకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే.రాజేశం, ఉపాధ్యాయులు కే శ్రీకాంత్, బివనిత, కే. సుజాత, అజాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలి



**జన్నారం, నవభూమి:-** రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి 15% నిధులు కేటాయించాలని బీజేవైఎం మండల అధ్యక్షులు ముడుగు ప్రవీణ్ డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో విద్యా రంగానికి 15 నిధులు కేటాయిస్తామని ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలన్నారు. అలాగే సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని డిమాండ్ చేశారు.

## అక్రమ అరెస్టులతో రైతు ఉద్యమాలను ఆపలేరు

**ములకలపల్లి మార్చి 13 నవభూమి:** ములకలపల్లి మండలంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్ మండల కేంద్రంలో సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక చట్టాలు, కార్పొరేట్, కంపెనీలకు అనుకూల విధానాలకు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాద్ లో సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపులో భాగంగా హైదరాబాద్ సదస్సుకు వెళుతున్న రైతు నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయటం సారి కాదని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చారిత్రాత్మకమైన రైతాంగ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరిస్తూ రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా రద్దు చేసిన మూడు చట్టాలను ప్రతిబింబించే విధంగా జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ ముసాయిదాలో కనీస మద్దతు ధరల చట్టం కానీ కొనుగోలుకు గ్యారెంటీ కాని లేదు అని రైతుల ఆరోపణ.

## గ్రామపంచాయతీ కార్మికులు
# పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలి

- ఎంపీడీవో, డిప్యూటీ తహాశిల్దార్కు వినతి పత్రం అందజేత





**వీపనగండ్ల మార్చి 14 నవభూమి-** వీపనగండ్ల మండల ఆయా గ్రామాలలో గ్రామపంచాయతీలో పని చేస్తున్న కార్మికులకు గత కొన్ని నెలలుగా వేతనాలు రాకపోవడం కుటుంబాలు పస్తులు ఉండాల్సి వస్తుందని, వెంటనే వేతనాలు చెల్లించి ఆదుకోవాలంటూ తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు ఎంపీడీవో, శ్రీనివాసరావు, డిప్యూటీ తహశిల్దార్ కృష్ణమూర్తి కి వినతి పత్రాలు అందించారు. పెండింగ్ మెత్తనాలు వెంటనే చెల్లించకపోతే ఈనెల 18న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపడతామని మండల పంచాయతీ కార్మికుల అధ్యక్షుడు వెంకటయ్య అన్నారు. పెండింగ్ లో ఉన్న రెండు నుంచి ఐదు నెలల వేతనాలు వెంటనే చెల్లించి ఇకనుంచి రెగ్యులర్ వేతనాలు ఇవ్వాలని, జీవో నెంబర్ 60 ప్రకారం కార్మికులకు వేతనాలు అందించాలని, కార్మికుల వేతనం కోసం ప్రత్యేక గ్రాంట్ ను ఏర్పాటు చేయాలని,పెరుగుతున్న జనాభా కనుగుణంగా గ్రామపంచాయతీలో కార్మికులను పెంచాలని అన్నారు. అలాగే ప్రతి ఒక్క వర్కర్ కు 5 లక్షలు ఇన్సూరెన్స్, ప్రమాద బీమా 10 లక్షలు, దహన సంస్కారాలకు 30000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేసి,ఆదివారం సెలవు ఇవ్వాలని, ప్రతి కార్మికుడికి సంవత్సరానికి మూడు జతల యూనిఫాం, చెప్పులు, సబ్బులు, నూనెలకు నగదు రూపంలో అలవెన్స్,తదితర డిమాండ్లతో కూడిన అవినీతి పత్రాన్ని ఎంపీడీవో డిప్యూటీ తహశిల్దార్ కు అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు గోవిందు, శివుడు, ఉపాధ్యక్షుడు రాజబాబు చారి, మహేష్, లక్ష్మయ్య, గంగమ్మ, బాలనాగమ్మ, ఎల్లమ్మ,తదితరులు పాల్గొన్నారు

# దాతృత్వం చాటినమాజీ సర్పంచ్ దంపతులు

- చెగుంట మండల రెవెన్యూ ఆఫీస్లో వాటర్ డిస్పెన్సరి ఏర్పాటు చేసినారు
- చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజుల పెళ్లిరోజు సందర్భంగా బహుకరణ



**చేగుంట, మార్చి, 13. నవభూమి-** దాతృత్వం చాటి ప్రజల దాహార్తి కోసం చెగుంట మండల రెవెన్యూ ఆఫీస్ లో వాటర్ డిస్పెన్సరి ని చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు లు గురువారం బహుకరించారు. ఆ ఆది దంపతులకు ఎమ్మార్వో, రెవెన్యూ అధికారులు ధన్యవాదములతో పాటు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాన ధర్మాలు దాతృత్వాన్ని పెంపొందించి, సమాజానికి మేలు చేస్తాయాన్నారు. ప్రతి నిత్యం ప్రజలు రెవెన్యూ కార్యాలయానికి వస్తున్న వారికే గాకుండా దాహార్తి అవసరంలో ఉన్న వారికి ఉపయోగపడే విధంగా సహాయం చేసిన స్వర్ణలత భాగ్య రాజ్ ల పెళ్లిరోజు తీపి గుర్తుగా ఏర్పాటు చేశారు. దాతృత్వ ద్వారా సమాజానికి సహాయపడటం ద్వారా దాన ధర్మాలు చేయవచ్చు అనే దానికి చక్కటి తార్కాణం అని అన్నారు. అందరూ చేస్తారు కానీ స్వర్ణలత భాగ్య రాజ్ లులి లికలకాలం గుర్తుండేలా చలి కాలం లో వేడి నీరు, ఎండా కాలంలో చల్ల నీరు వచ్చే డిస్పెన్సర్ యంత్రాన్ని బహుకరించిన అందరి మనసులు హృదయాలు దోచుకున్నారు. దాన ధర్మాలు చేయడం ద్వారా పుణ్యాలు లభిస్తాయనే సత్ సంకల్పంతో ఈ మంచి సేవలు అందించే గొప్ప మనసున్న మంచి మనసులు అని వారి సేవలను కొనియాడారు. దానం చేసే వ్యక్తి దానం స్వీకరించే వ్యక్తి అని ఆలోచించకుండా సమాజానికి మేలు చేస్తుంది అనే విశ్వాసం తో నమ్మకంతో చేసిన గొప్ప పని అన్నారు. దానం చేయడం ద్వారా సకల శుభాలు చేకూరతాయి, మనశ్శాంతి లభిస్తుందనే సదుద్దేశ్యంతో సేవా చేసి తరించాడని శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో చెగుంట తహసీల్దార్ నారాయణ, డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్.రెవెన్యూ ఇన్స్పెక్టర్ జై భారత్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దివ్యశ్రీ.సర్వేర్ రవీందర్. శ్రావణ్.రాజేష్. ప్రవీణ్.గాంధీరాజ్.రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**పరిగి,మార్చి13 (నవభూమి)** ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ వైద్య అధికారులకు సూచించారు. గురువారం పూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి తో కలసి జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని ఇన్ పేషెంట్, లాబరేటరీ, మందుల నిల్వ గదితో పాటు ఔట్ పేషెంట్, ఏఎంసీ తదితర రిజిస్టర్ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా భవన పరిసరాలను పరిశీలించిన కలెక్టర్ మరమ్మతులు పనులను త్వరితగతిన చేపట్టాలని అదేవిధంగా ఆసుపత్రి, పరిసర ప్రాంతాలు పరిశు భ్రంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో అవసరాలకు అనుగుణంగా లైట్లు, ఫ్యాన్లు సమకూర్చాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో నిర్వహిస్తున్న వివిధ పరీక్షలు, గర్భిణీలకు అందిస్తున్న వైద్య సేవలు, ప్రసవాల వివరాలపై ఆయన ఆరా తీశారు. ఆసుపత్రిలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, ఏవైనా మందుల లోటు ఉంటే తన దృష్టికి తీసుకు వచ్చినట్లయితే అవసరమైన మందులను సరఫరా చేయిస్తానని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ఆకస్మిక పర్యటనలో తహసిల్దార్ భరత్ గౌడ్, డాక్టర్ దేవికా రెడ్డితో పాటు ఇతర వైద్య సిబ్బంది ఉన్నారు.

# మినీ కిసాన్ మేళా మహిళా రైతుల సమ్మేళనం






**చేగుంట మార్చ్ 14 నవభూమి–** చేగుంట మండలంలోని వడియారం ఫంక్షన్ హాల్లో, సెహగల్ ఫౌండేషన్ వారు హైటెక్ సీడ్ కంపెనీవారి సహకారంతో మినీ కిసాన్ మేళ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, 10 గ్రామాలనుండి 120 మహిళా రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అతిథులుగా . మహేందర్ కుమార్, ప్రముఖ శాస్త్రవేత్త-సి. నారాయణ, చేగుంట, రాజ్ నారాయణన్, – మెదక్, హరిప్రసాద్, –మెదక్, . రవి కుమార్, సైంటిస్ట్ , –తునికి, హైటెక్ సీడ్స్ నుంచి మొయినుద్దీన్– , విభా మేడం– లీడ్– గాయత్రి–, బిందు హాజరైనారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రోగ్రామ్ లీడ్ వాణి మాట్లాడుతూ మహిళా రైతుల సాధికారత మరియు మెరుగైన యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా వారి సామర్థ్యాన్ని పెంపొందించడం గురించి ఫౌండేషన్ సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తూనేవుంటారని, పంట ఉత్పాదకతను పెంచి, మహిళా రైతుల ఆదాయాన్ని పెంచేలా చేసి వారి జీవన శైలి అభివృద్ధికై నిరంతరం పాటు పడటమే వారి ముఖ్య ఉద్దేశమని వివరించారు. 2024–25 సంవత్సరంలో ఫౌండేషన్ నిర్వహించిన వివిధ వ్యవసాయ సంబంధిత కార్యక్రమాలను చక్కగా ప్రెసెంటేషన్ రూపంలో వివరించారు. ఈ సందర్భంగా, ఉత్తమ ప్రతిభ కనబరచిన మహిళా రైతులను, ప్రగతిశీల మహిళారైతులను శాలువా మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. వాణి మాట్లాడుతూ మహిళారైతుల శ్రమను, పట్టుదలను, వ్యవసాయం పట్ల ఉన్న అంకిత భావాన్ని ఎంతగానో కొనియాడారు. "సశక్త మహిళలు, సమృద్ధి పంటలు" అన్న నినాదాన్ని నొక్కి వక్కాణించారు. మహిళా రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను ఆహ్వానించాలని, పంట మార్పిడికి సిద్ధంగా ఉండాలని, నీటి ఎద్దడిని తట్టుకునే పంటల గురించి, బిందు సేద్యం గురించి ఆలోచించాలని తెలియజేసారు. సుస్థిర వ్యవసాయానికి మహిళా రైతులే మార్గం అని, వారిని ప్రోత్సహించాలని, వారే గ్రామాభివృద్ధికి, దేశాభివృద్ధికి మార్గదర్శకమని కొనియాడారు. అసిస్టెంట్ ప్రోగ్రాం లీడ్ అవినాష్ మాట్లాడుతూ మెరుగైన యాజమాన్య పద్ధతులను పాటించడం వలన అధిక దిగుబడులను సాధించవచ్చని తెలియజేసారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన వారు ఫీల్డ్ అసిస్టెంట్స్ విజయ్, శ్రావణ్ బాబు మరియు సునీత

# జన్నారంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**జన్నారం, నవభూమి :–** మండలంకేంద్రంలో గురువారం నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు నిండు అసెంబ్లీ సాక్షిగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగినది. దళిత స్పీకర్ అయినటువంటి గడ్డం ప్రసాద్ కుమార్ పైన చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలకు గానూ క్షమాపణలు కోరి, వారి వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకోవాలి లేనియెడల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతామని తెలియజేస్తున్నాం. ఇకార్యక్రమంలో పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం, సీనియర్ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష యాడ్స్ పంపిణీ చేసిన భద్రకాళి రోడ్ లైన్స్ యాజమాన్యం



**చేగుంట మార్చ్ 14 నవభూమి–** చేగుంట మోడల్ స్కూల్లో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ప్యాడ్స్ పంపిణీ కార్యక్రమం భద్రకాళి రోడ్ లైన్స్ కొండాపూర్ శ్రీ దుర్గా రెడ్డి మరియు శ్రీకాంత్ రెడ్డి లు చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ హాజరయ్యారు అలాగే ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మేడం చంద్రకళ మరియు ప్రతి క్లాస్ ఉపాధ్యాయులు ప్రవీణ పాల్గొన్నారు

# చేగుంట మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు: తాజా మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్



**చేగుంట మార్చి 14 నవభూమి–** చేగుంట మండలం ప్రజలకు పరిసర ప్రాంత ప్రజలకు చేగుంటమాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చేగుంటమాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ చేగుంట మండల ప్రజలకు పరిసర ప్రాంత ప్రజలకు హోలీ పండుగ పురస్కరించి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని అన్నారు.సహజ రంగులతో పండుగ జరుపుకోవాలని చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. చేగుంట మండల వ్యాప్తంగా నిండు చెరువులు మత్తడి దునుకుతూ,పాడి పంటలతో ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య పండగను జరుపుకోవాలని చేగుంటమాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ తెలిపారు. పచ్చని చిగురులతో కొత్తదనం సంతరించుకుని,వినూత్నంగా పున:ప్రారంభమయ్యే ప్రకృతి కాలచక్రానికి హోలీ పండుగ స్వాగతం పలుకుతుందని చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు.చిగురించే ఆశలతో తమ జీవితాల్లోకి నూతనత్వాన్ని హోళీరూపం లో స్వాగతం పలికే భారతీయ సాంప్రదాయం రమణీయమైనదన్నారు

# శాసన మండలి సభ్యునిగా ఎన్నికైన డాక్టర్ అద్దంకి దయాకర్



**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి , మార్చ్ 14 :** శాసన మండలి సభ్యునిగా డాక్టర్ అద్దంకి దయాకర్ నియమితులయ్యారు . గురువారం ఈ మేరకు తన తల్లి, భార్య మరియు మంత్రులు నాయకులతో కలిసి ఎన్నికైన పత్రం అందుకున్నారు. ఎట్టకేలకు పెద్దల సభలోకి యువ నాయకుని ప్రవేశం జరుగుతోంది . విద్యార్థి నాయకుడిగా రంగ ప్రవేశం చేసిన అద్దంకి దయాకర్ ఎస్సీల్లో ఏబిసిడి వర్గీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో స్వర్గీయ పివి రావు వెంట పనిచేశారు . పివి రావు ఆకస్మికంగా మృతి చెందడంతో మాల మహానాడు విడిపోయింది జాతీయ మాల మహానాడు కమిటీ ఏర్పాటు చేసుకొని పనిచేశారు . మరోవైపు తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తూ జేఏసీ వైస్ చైర్మన్ గా పని చేశారు. 2014లో కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు పార్టీలో చేరారు . నల్గొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం నుండి 2014, 2018 లో రెండు పర్యాయాలు పోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓడిపోయారు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా కొనసాగుతూ నేటి ముఖ్యమంత్రి నాటి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అధ్యక్షులు రేవంత్ రెడ్డికి సన్నిహితంగా మెదిలారు. మునుగోడు శాసనసభ్యులుగా ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేయడంతో ఏర్పడ్డ ఉప ఎన్నికల సందర్భంగా జరిగిన ఒక సమావేశంలో కార్యకర్తలనుంచి వచ్చిన ఒత్తిడితో కోమటిరెడ్డి బ్రదర్స్ పై మాట జారారు . ఆనాటి నుండి నేడు ఎమ్మెల్సీగా ఎన్నికయినాటి వరకు అవమానాలు భరిస్తూ వచ్చారు . కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్నతమైన రాజకీయ పదవిలో ఉంటారని రాజకీయ పరిశీలకులు భావించిన . ఆయన ఒక సామాజిక వర్గం అనేక పర్యాయాలు అడ్డు తగిలినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. గత సంవత్సరం క్రితమే శాసనమండలి సభ్యునిగా ఎంపికైతున్నారని ప్రకటనలు వచ్చిన ఆ అవకాశం ప్రస్తుత పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ కు దక్కింది. ఎన్నిసార్లు చర్చలో పాల్గొన్న తనకు మరో ఉన్నతమైన పది వస్తుందని నిరాశ పడకుండా సమర్థించుకుంటూ వచ్చారు . చిట్టా చివరిగా అనేక రకాల ఒత్తిళ్ల సమీకరణలో భాగంగా అధిష్టానం అద్దంకి దయాకర్ కు శాసనమండలి సభ్యునిగా ఎంపిక చేసింది . దీంతో రెండు రోజుల క్రితం నామినేషన్లు వేసిన అద్దంకి దయాకర్ కు పోటీ నామినేషన్ లేకపోవడంతో గురువారం శాసన సభ్యుల కోటాలో శాసనమండలి సభ్యునిగా ఎంపికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్ బాబు, ఉత్తంకుమార్ రెడ్డి, మరో శాసనమండలి సభ్యురాలుగా ఎంపికైన సినీ నటి విజయశాంతి , తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామిల్ , ఇతర నాయకులు అధికారులు అభిమానులు పాల్గొన్నారు

# మోతాదుకు మించిన మందులు వాడితే కిడ్నీలకు ప్రమాదం




**సత్తుపల్లి, నవభూమి, మార్చి 13 :** మోతాదుకు మించిన మందులు వాడినా, ధూమపానం, మద్యపానం అలవాట్లు కిడ్నీల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని సత్తుపల్లి ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, కిడ్నీ డయాలసిస్ డయాలసిస్ విభాగం అధిపతి డాక్టర్ సురేష్ లాల్ అన్నారు. గురువారం జలగం వెంగళరావు అటానమస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంతు శాస్త్ర విభాగం, భాగ్య హెల్త్ విభాగం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. గోపి ఆధ్వర్యంలో ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకొని గవర్నమెంట్ ఏరియా ఆసుపత్రి కిడ్నీ డయాలసిస్ యూనిట్ ని క్షేత్రస్థాయి అధ్యయనానికి బీఎస్సీ లైఫ్ సైన్స్ విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ సురేష్ లాల్ మాట్లాడుతూ ఇష్టమొచ్చిన రీతిలో పెయిన్ కిల్లర్స్ వాడ రాదన్నారు. డాక్టర్ సలహా లేకుండా స్వయం నిర్ణయంతో మోతాదుకు మించి మందులను వాడడం కిడ్నీలకు నష్టం కలుగుతుందన్నారు. ధూమపానం, మద్యపానం అలవాట్లు ఉంటే మానుకోవాలన్నారు. శారీరక శ్రమ తప్పనిసరన్నారు. సక్రమమైన ఆహార నియమాలు పాటించకపోవడం వలన నష్టం కలుగుతుందన్నారు. మరి కొందరిలో వంశపారపర్యంగా కిడ్నీ సమస్యలు రావచ్చన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఈ మధ్యకాలంలో ఎక్కువ మంది కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నారు దానికి గల కారణాలను విద్యార్థులకు వారు వివరించడం జరిగింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఈ విషయాల మీద ఎక్కువగా అవగాహన ఉంటే వారి గ్రామాలలో ప్రజలకు అవగాహనను తీసుకొస్తారన్నారు. ఏ రకమైనటువంటి ఆహార నియమాలు తీసుకుంటే కిడ్నీ వ్యాధులు దరిచేరవో విద్యార్థులకు సూచించారు. విద్యార్థిని, విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. అక్కడ ఉండే డయాలసిస్ పేషంట్ల స్థితిగతులను విద్యార్థులు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డయాలసిస్ ఇంచార్జ్ వినోద్ , కళాశాల జంతు శాస్త్ర అధ్యాపకులు రవి కుమార్ , దండు వెంకటేశ్వర్లు , డయాలసిస్ సిబ్బంది విద్యార్థిని, విద్యార్థుల సందేహాలు తీర్చారు

## సేవా దృక్పథంతో మనసున్న మనిషిగా చాటుకున్న మీ సేవ జుర్రు పరుశురాం యాదవ్



**చిన్నంబావి మార్చ్ 13నావభూమి ప్రతినిధి-** చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు మీసేవ జుర్రు పరుశరాము యాదవ్ చిన్నంబావి మండలంలోని కేజీబీవీ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థినిలకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్ను, పెన్సిల్, స్కేల్, ఎరేజర్ వంటి ఎక్సమ్ కిట్టు ను తన సేవా దృక్పథంతో మనసున్న మనిషిగా చాటుకున్న మీసేవ జుర్రు పరుశురాం యాదవ్. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ కేజీబీవీ లోని పదవ తరగతి విద్యార్థినిలు ఎవరైనా ఈ పబ్లిక్ పరీక్షలో 10/10 లేదా 9.9 మార్క్స్ పర్సంటేజ్ సాధించిన ఎవరికైనా ఎంతమందికైనా మూడు వేల రూపాయలను బహుమతిగా అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ఇలా భయభ్రాంతులకు గురి కాకుండా మంచి మనసుతో ప్రశాంతంగా పరీక్షలు మంచిగా రాయాలని అందరికీ ఆల్ ది బెస్ట్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చిన్నంబావి మండల యూత్ అధ్యక్షుడు గంగారి శ్రీనివాసులు మరియు సోషల్ మీడియా కోఆర్డినేటర్ జగదీష్ మరియు శంకర్, బొల్లు శీను, రమేష్, శ్రీమంతుడు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రాణాలిక బద్ధంగా చదవాలి: సీఐ శివచంద్ర



**చేగుంట మార్చి 14 నవభూమి-** పి.యం.శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో వికారాబాద్ ఉమెన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివచంద్ర విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివినట్లయితే, ఉన్నత శిఖరాలు ఎదుగుతారని, సమయం వృధా చేయడం ద్వారా భవిష్యత్తులో ఏమి సాధించలేరని, సమయాన్ని సద్వినియోగం చేసుకొని చదవడం, చదివిన దాన్ని పునఃశ్చరణ చేయడం, వాటిని గుర్తుంచుకోవడం ద్వారా భవిష్యత్తులో వచ్చే పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారని వారన్నారు, ప్రస్తుతం పదవుల్లో ఉన్న గొప్ప వ్యక్తులు ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాల చదువుకున్నారని, మీరు కూడా వారిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో గొప్ప వ్యక్తులు కావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఎంఈఓ నీరజ, రఘుపతి, రాజేశ్వర్,సుధాకర్ రెడ్డి, రాధా, రమా, రమాదేవి,శారదా, చల్లా లక్ష్మణ్,మనోహర్ రావు, వెంకటేష్ ,సురేందర్, రేఖ,భవాని, సరస్వతి, శ్రీవాణి ,ఉమా, ఉమామహేశ్వరి పాల్గొన్నారు

## దహన సంస్కారాలకు రూ.20 వేల నుండి రూ.30 వేలకు పెంపు

**పాల్వంచ మార్చి 13 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ జెన్కోలో పనిచేస్తూ, మరణించిన వారి కుటుంబ సభ్యులకు దహన సంస్కారాల కింద రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం ఇకపై ముప్పై వేల రూపాయిలు అందచేయనున్నట్లు టి ఆర్వి కె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో కేవలం రూ.20వేలు మాత్రమే ఇచ్చేవారని, ఇప్పుడు రూ.30 వేలు పెంచుతూ ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ డా. ఆదిత్య పరాశ్రీ స్వామికి

# రాష్ట్ర ప్రభుత్వం సెక్యూరిటీని నియమించాలి

- తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు వినతి పత్రం అందజేసిన
- తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ





**వీపనగండ్ల మార్చి 14 నవభూమి-** నారాయణపేట జిల్లా ఊట్కూరు మండలం బిజ్వారం గ్రామంలోని, శ్రీశ్రీశ్రీ అంబాత్రేయ క్షేత్రం వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీశ్రీశ్రీ డాక్టర్ ఆదిత్య పరాశ్రీ స్వామి, మన మాదిగ కులానికి చెందిన గురువుజీ కాబట్టి, స్వామీజీ పైన విమర్శలు చేస్తూ, దాడులు చేయడానికి. బెదిరింపు ఫోన్ కాల్ వస్తున్నాయని, 2ం2 సెక్యూరిటీ ని నియమించాలని, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, మహబూబ్ నగర్ జిల్లా ఇన్ చార్జీ మంత్రి దామోదర రాజనర్సింహ కి తన నివాసంలో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల రామన్న మాదిగ తెలిపారు. మీసాల రామన్న మాదిగ మాట్లాడుతూ,,, ఇప్పటికే స్వామీజీ పేరు మీద ఇన్స్టాగ్రామ్ ఫేక్ అకౌంట్ తయారు చేసి, స్వామీజీ పేరు మీద పేద ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తూ, స్వామీజీ పేరునీ బద్నాం చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని, తెలంగాణ దండోరా ఆధ్వర్యంలో నారాయణపేట్ ఎస్పీ కి కంప్లైంట్ చేయడం జరిగిందాని అన్నారు. మాదిగ కులానికి సంబంధించిన శ్రీశ్రీశ్రీ . డాక్టర్ ఆదిత్య పరశ్రీ స్వామి కి ప్రాణహాని ఉంది కాబట్టి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి సెక్యూరిటీనీ నియమించాలని, తెలంగాణ రాష్ట్రంలో మహా మేధావి, మాదిగ కులంలో పుట్టి ప్రపంచాన్ని చదివిన గొప్ప మరో సంతు రవిదాస్ మహారాజ్ గా మాన్యశ్రీ శ్రీశ్రీశ్రీ డాక్టర్ ఆదిత్య పరాశ్రీ స్వామి కాబట్టి తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి 2ం2 సెక్యూరిటీ నియమించాలని, మన జాతి మహా మేధావి ప్రపంచమే గర్వించదగ్గ శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరశ్రీ స్వామీజీ కి ప్రాణహాని జరగకుండా తక్షణమే సెక్యూరిటీనీ నియమించాలని వినతి పత్రం మంత్రి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గడ్డ యాదయ్య మాదిగ, తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘాల అధ్యక్షుడు గంధం రాములు, తెలంగాణ దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు దొమ్మింటి శివకుమార్ మాదిగ, తెలంగాణ దండోరా రాష్ట్ర విద్యార్థి ఫోర్స్ కోఆర్డినేటర్ మీసాల ఎల్లేష్ మాదిగ, తెలంగాణ దండోరా మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు భీమ్రాజ్ మాదిగ, తెలంగాణ దండోరా హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు రవికుమార్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# మంథని జేఎన్టీయూలో పర్యటించిన వీసీ





**రామగిరి మార్చి 13 నవభూమి:** జేఎన్టీయూ హైదరాబాద్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ టి కిషన్ కుమార్ రెడ్డి గురువారం మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో పర్యటించారు. ఇటీవలనే విసిగా పదవి బాధ్యతలు స్వీకరించిన కిషన్ కుమార్ రెడ్డి సతీమణి సుజన తో కలిసి మొట్టమొదటిసారి మంథని కళాశాలను సందర్శించారు. ప్రిన్సిపాల్ బి విష్ణువర్ధన్ విసి దంపతులకు సాదర స్వాగతం పలికారు. కళాశాల ప్రాంగణంలోని సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా మైదానంలో ఇటీవల నిర్మించిన బాస్కెట్బాల్ కోర్టును ప్రారంభించారు. క్రీడా మైదానాన్ని తిలకించి కళాశాల క్రీడాకారులతో మాట్లాడారు. క్రీడా మైదానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అకడమిక్ బ్లాక్-1లో మహిళలకై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విశ్రాంతి గదిని విసి సతీమణితో కలిసి ప్రారంభించారు. ప్రిన్సిపాల్ కళాశాలకు సంబంధించిన అనుమతులు, ఫ్యాకల్టీ, ఔట్సోర్సింగ్, విద్యార్థుల సంఖ్య, ల్యాబ్లు, ప్లేస్మెంట్ వివరాలు విసికి తెలిపారు. అనంతరం సింగరేణికి చెందిన రెస్క్యూ జిఎం కె శ్రీనివాస్ రెడ్డి, ఏరియా వర్క్ షాప్ ఎజిఎం ఎర్రన్న, ఎక్స్ ప్లోరేషన్ డిజిఎం సుభాస్తో సమావేశం నిర్వహించి పలు విషయాలపై చర్చించారు. పారిశ్రామిక ప్రాంతంలో ఇంజనీరింగ్ కళాశాల ఉన్నందున ఉద్యోగులు బీటెక్, ఎంటెక్ కోర్సులు చేసుకునే విధంగా కోర్సులను ప్రారంభించాలని కోరారు. సెమినార్ హాల్లో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఔట్సోర్సింగ్ సిబ్బంది, విద్యార్థులో సమావేశం నిర్వహించి పలు విషయాలను తెలిపారు. అలాగే వీరి వద్ద నుంచి ఫీడ్బ్యాక్ తీసుకున్నారు. కాంట్రాక్టు అధ్యాపకుల వేతనాలతో పాటు సమస్యలు తీరుస్తానన్నారు. విద్యార్థులకు ప్లేస్మెంట్స్ వచ్చేలా పలు చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల ఆవరణలో విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. విసి దంపతులను కళాశాల యాజమాన్యం గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి లైబ్రేరియన్ రమణ, జూనియర్ అసిస్టెంట్లు, కాంట్రాక్టు అధ్యాపకులు, ఔట్సోర్సింగ్, విద్యార్థులు పాల్గొన్నారు

## పాల్వంచ త్రివేణి పాఠశాలలో ఆనందోత్సహాలతో హెూలీ సంబరాలు

**పాల్వంచ మార్చి 13 నవభూమి ప్రతినిధి:** పట్టణ పరిధి లోని దమ్మపేట సెంటర్ లో గల త్రివేణి పాఠశాలలో ముందస్తు హెూలీ పర్వదినాన్ని గురువారం అత్యంత ఉత్సహంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ జి నేతాజీ నేతృత్వంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఈ వేడుకలు కొనసాగించారు. వసంత ఋతువులో ప్రకృతి పులకరించే వర్ణ శోభిత పర్వదినమే ఈ హెూలీ పండుగని, ఈ పండుగ అందరి జీవితాలలో వసంత రంగులు పూయాలని, పిల్లలకు ప్రకృతి పట్ల అవగాహన కల్పించే విదంగా చక్కగా వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సిఆర్ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, ఇతర సిబ్బందికి హెూలీ శుభాకాంక్షలు.



# పండ్ల తోట పెంపకానికి దరఖాస్తు చేసుకోండి:ఎంపీడీఓ శ్రీనివాస్



**వీపనగండ్ల మార్చి 14 నవభూమి-** వీపనగండ్ల మండల పరిధిలోని గ్రామాల రైతులు 2025- 26 సంవత్సరానికి పండ్ల తోటల పెంపకానికి (మామిడి, బత్తాయి, నిమ్మ, మునగ, కొబ్బరి, ఆయిల్ ఫామ్ మరియు డ్రాగన్ ఫ్రూట్) పెంపకంలో ఆసక్తి ఉన్న చిన్న సన్నకారు రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు.పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తు చేసుకునే రైతులు భార్యాభర్తలకు 5 ఎకరాల లోపల భూమి ఉండాలని,సాగునీరు సౌకర్యం ఉన్న రైతులు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.జాబ్ కార్డ్, ఆధార్ కార్డ్, రైతు పాస్ బుక్, బ్యాంకు అకౌంట్ బుక్, ఆర్ ఓ ఆర్ 1 బి, ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో, తోట పెట్టుకొనే భూమి ఫోటో పత్రాలు గ్రామపంచాయతీలలో సమర్పించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల పరిధిలోని వివిధ గ్రామాల అర్హత కలిగిన రైతులు వినియోగించుకోవాలని సలహా ఇచ్చారు

# మంత్రి జూపల్లికీ కృతజ్ఞతలు తెలిపిన మండల కేంద్ర కాంగ్రెస్ నాయకులు




**వీపనగండ్ల, మార్చి 14 నవభూమి-** వనపర్తి జిల్లా కేంద్రం నుండి వీపనగండ్ల మండల కేంద్రానికి ప్రజల అవసరాల రవాణా సౌకర్యార్థం ఆర్టిసి బస్సులు కేటాయించినందుకు మంత్రి మంత్రి జూపల్లి కృష్ణారావుకు మండల కేంద్రం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,, మండల కేంద్రం ఏర్పాటు అయినప్పటినుండి చందాపురం రాయినపల్లి మాందాపురం, బుసిరెడ్డిపల్లి పుల్గర్ చర్ల, కల్వరాల మీదుగా మండల కేంద్రానికి రవాణా సౌకర్యం లేదని కానీ మంత్రి చొరవ తీసుకొని రవాణా సౌకర్యం ఏర్పాటు చేయడం అభినందనీయమని వారన్నారు.కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, గ్రామ అధ్యక్షుడు నక్క విష్ణు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు బసవరాజ్ గౌడ్, సీనియర్ నాయకులు ఎస్.రవీందర్ రెడ్డి,ఎత్తం కృష్ణయ్య, గోపి,కావలి మహేష్, వైయస్ వెంకటయ్య, రాజు మంత్రి జూపల్లి కృష్ణారావు క కృతజ్ఞతలు తెలిపారు

# ప్రగతి పాఠశాలలో ఓపెన్ హౌస్ డే

**రామగిరి మార్చి 13 నవభూమి:** రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని ప్రగతి పాఠశాలలో ఓపెన్ హౌస్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అబాకస్ వరల్డ్ బెస్ట్ టీచర్, గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత ఏ. గంగాధర్ ఓపెన్ హౌస్ డే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని తమ పిల్లల యొక్క విద్యా ప్రమాణాలు, సామర్థ్యాలను తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి ఇన్చార్జి రాము టీచర్స్ ఇందిరా, అనిస, కోమలత, జ్యోతి, స్వాతి, బిందు, సౌజన్య, సౌమ్య విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.





# మా ఉద్యోగాలు మాకు కావాలి

## -జేఎన్టీయూ ఔట్సోర్సింగ్ తొలగింపు ఉద్యోగులు



**రామగిరి మార్చి 13 నవభూమి:** గురువారం జేఎన్టీయూ కాలేజ్ (మంథని)సందర్శనకు వచ్చిన వైస్ ఛాన్సలర్ డాక్టర్ కిషన్ కుమార్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన జేఎన్టీయూ ఔట్సోర్సింగ్ తొలగింపు ఉద్యోగులు 2014 సంవత్సరం లో సుమారు 140 మంది నిరుపేద కుటుంబాలకు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ వెనుకబడిన వర్గాలకు చెందిన ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అయిన మమ్మల్ని రాజకీయ రంగు పులిమి అకారణంగా ఉద్యోగాలనుండి తొలగించి మా కుటుంబాలను రోడ్డు మీద పడేసారు అని, వీసీ కి విన్నవించడం జరిగింది, వీసీ స్పందిస్తూ సమస్యను పరిశీలించి తప్పకుండా మీకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొలగింపు ఉద్యోగులు తాటి సతీష్, మోత్కూరి వెంకటేష్, మంథని సంపత.సిద్ధం రాంనారాయణ, మోత్కూరి అవినాష్ గౌడ్, మార్కొండ సంతోష్, బుద్ధార్థి శ్రీనివాస్, కొండపర్తి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**జన్నారం, నవభూమి :-** జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్ మండలంలోని నగునూరు గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం పై జరిగిన దాడిని గురువారం దళిత సంఘం నాయకులు ఖండించారు. విగ్రహం పై దాడి చేసి అవమానపర్చిన వారిని పట్టుకొని శిక్షించాలని,అలాగే మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు సిటిమల భరత్ కుమార్, తాళ్లపల్లి రాజేశ్వర్, ఇందయ్య,మేకల మాణిక్యం,జంగం రవి,దుమల్ల రమేష్ పాల్గొన్నారు

# రెండు లేగదూడలకు జన్మనిచ్చిన ఆవు

**పరిగి,మార్చి 13 (నవభూమి)** వికారాబాద్ జిల్లా, దోమ మండల పరిధిలోని, దోర్నాలపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ వెంకన్న పొలం దగ్గర రెండు లేగ దూడలకి ఆవు జన్మనిచ్చింది.దీంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు



# సెంటినరీ కాలనీలో ఘనంగా కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు



**రామగిరి మార్చి 13 నవభూమి:** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షురాలు, భారత జాగృతి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల కవిత జన్మదిన సందర్భంగా సెంటినరీ కాలనీలో ఆర్జీ-3 ఏరియా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ సింగిల్ సంపత్, సెంట్రల్ సెక్రటరీలు ఈసంపల్లి రమేష్, బి శ్రీకాంత్ రావు, ఏఎల్పి ఫిట్ సెక్రటరీ దాసరి మల్లేష్, నాయకులు అల్లం తిరుపతి, సైన్ల సత్యనారాయణ, బుద్దే ఉదయ్, హరి ప్రసాద్, సందీప్, శివశంకర్, పొన్నం సదయ్య, కొప్పుల సురేష్, క్రాంతి, వెంకటేష్, చిరంజీవి పాల్గొన్నారు.

# శాసనసభ స్పీకర్‌ను గౌరవించడం నేర్చుకోండి

## జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఫేమస్ గ్రూప్ ఆఫ్ చైర్మెన్ వేమారెడ్డి



**వికారాబాద్ మార్చి 13 నవభూమి ప్రతినిధి-** శాసనసభలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని గౌరవించడం నేర్చుకోవాలి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఫేమస్ గ్రూప్ ఆఫ్ చైర్మెన్ వేమారెడ్డి పేర్కొన్నారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత పది సంవత్సరాలు పాలించిన బి ఆర్ఎస్ నాయకులు ఫ్యాషన్ సభ స్పీకర్ ను గౌరవించడం నేర్చుకో లేదంటే సమాజానికి సిగ్గుచేటని ఆయన ఆవేదన చేశారు పది సంవత్సరాలపాటు మంత్రిగా ఉన్న జగదీష్ రెడ్డి ఆయనకు మతి భ్రమించిందని ఆయన అన్నారు. అసెంబ్లీలో తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని ఏకవచనంతో మాట్లాడిన జగదీశ్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి లేని పక్షంలో జగదీశ్వర్ రెడ్డిని బయట తిరగనియం పది సంవత్సరాల మంత్రిగా పనిచేసిన జగదీశ్వర్ రెడ్డికి అసెంబ్లీలో మాట్లాడే పద్ధతి తెలువని మూరు?డు మర్యాదగా క్షమాపణ చెప్పని పరిస్థితుల్లో బయట బయట తిరగనియ్యమని హెచ్చరిస్తూ మర్యాదగా క్షేమంగా చెప్పాలి వీరి వీర్రవీరుడుతనానికి జనాలు బుద్ధి చెప్పినా తెలివి రాలేదు ఈరోజు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక మతిభ్రమించి మాట్లాడుతున్నారు నోరు అదుపులో ఉంచుకొని ఉండాల్సిందిగా ఆయన సూచించారు

# ఎంపీడీవో ఆధ్వర్యంలో వీక్లీ సమీక్ష సమావేశం

**పరిగి,మార్చి 13 (నవభూమి)** దోమ మండల ప్రజా పరిషత్ కార్యాలయము లో ఎంపీడీఓ అధ్యక్షతన వీక్లీ సమీక్షా సమావేశము నిర్వహించారు. ఇట్టి సమీక్ష సమావేశములో ఇంద్దిరమ్మ ఇండ్లు,త్రాగు నీటి సమస్య సమ్మర్ యాక్షన్ ప్లాన్, ఎల్ఆర్ఎస్ స్కీం ఎన్ఆర్ఈజీఎస్ వర్క్స్, లేబర్ మొబలైజషన్, ఎస్బిఎం స్వచ్ఛ భరత్ మిషన్ మరుగు దొడ్ల నిర్మాణము పురోగతి మరియు హౌస్ టాక్స్ కలెక్షన్స్ పురోగతి పై సమీక్ష సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గ్యామ, ఎంపీ ఓ రాజేష్, ఏపీవో,పంచాయతీ కార్యదర్సులు టి ఏ లు,పాల్గొన్నారు

